# తెలంగాణ రాష్ట్ర విద్యుత్ రెగ్యూలేటరీ కమీషన్

డోర్ నెం. 11-4-660, 5వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, లక్డి-కా-పూల్, హైదరాబాద్ - 500 004

శ్రీయుత కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇఆర్సీ గారికి,
హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.

విషయం :- **2022-23** యాన్యువల్ రెవెన్యూ రిక్వైర్‌మెంట్ (ఏఆర్ఆర్) అభ్యంతరాలు - పరిశీలిన గురించి.

టారీఫ్ పెంచడం :

**1.** యాన్యువల్ రెవెన్యూ రిక్వైర్‌మెంట్‌కు సంబంధించి వినియోగదారులపై రూ.6,830.90 కోట్లు భారాలు వేయడమేగాక లోటు రూ.4,097.23 కోట్లు చూపారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.5,651.65 కోట్లు సబ్సిడీ ఇచ్చినప్పటికీ లోటును చూపడం, ఆ లోటును ఎలా భర్తి చేస్తారో చెప్పలేదు. (కోట్లలో)

| డిస్కాంలు | ప్రభుత్వ సబ్సీడీ | ట్యారీఫ్ పెంచడం | లోటు |
|---|---|---|---|
| దక్షిణ | 4,254.15 | 5,044.27 | 2,686.79 |
| ఉత్తర | 1,397.50 | 1,786.63 | 1,410.44 |
| **మొత్తం** | **5,651.65** | **6,830.90** | **4,097.23** |

ఈ లోటును భర్తీ చేయడానికి ఎలాంటి టారీఫ్ పెంచడంగానీ, అంతర్గత సామర్థ్యం పెంచుకోవడం ద్వారా గానీ పూర్తి చేసుకునేటట్లు ఎలాంటి ప్రతిపాదన డిస్కాంలు చేయలేదు. అనగా ఈ లోటును కొంత కాలం తరువాత మళ్ళీ వినియోగదారులపై వేసే అవకాశం ఉంది.

**2. 2018-19 నుండి 2021-22 వరకు లోటును ఎలా భర్తీ చేస్తారు.**

గత 4 సంవత్సరాలుగా డిస్కాంలు రెగ్యులేటరీ కమీషన్‌కు ఎలాంటి టారీఫ్ ప్రపోజల్స్ ఇవ్వలేదు. ఆ సంవత్సరాలలో వచ్చిన లోటును విడిగా చూపారు. ఆ లోటును ఎలా భర్తీ చేస్తారో, ఎలాంటి ప్రతిపాదన చేయలేదు. టారీఫ్‌లను చట్ట ప్రకారం నవంబర్‌లో కమీషన్‌కు డిస్కాంలు ప్రతిపాదించాలి. ఫిబ్రవరిలో బహిరంగ విచారణ జరిపి కమీషన్ టారీఫ్‌లు నిర్ణయించాలి. ప్రభుత్వ ఒత్తిడి ద్వారా గత 4 సంవత్సరాలుగా ఏఆర్ఆర్‌లు ఇవ్వకపోవడం చట్టాన్ని దిక్కరించినట్టు అయ్యింది. దీనికి బాధ్యులు ఎవరు ? రెగ్యులేటరీ కమీషన్ డిస్కాంలపై ఎలాంటి చర్యలు తీసుకుంది. గత 4 సంవత్సరాలలోటు ఈ విధంగా ఉంది. (కోట్లలో)

| | |
|---|---|
| 2018-19 | 10,232.74 |
| 2019-20 | 7,317.29 |
| 2020-21 | 8,666.76 |
| 2021-22 | 10,624.84 |
| మొత్తం | 36,841.63 |

IPC & RAC
GM/IPC & RAC
DE / RAC
DE / IPC
AO / IPC
ADE / IPC
ADE / Plg
ADE / RAC
PESHI
CGM / IPC & RAC

ఇంత లోటును డిస్కాంలు పూరించడానికి ఎలాంటి ప్రతిపాదనలు చేయకపోవడం ఆశ్చర్యకరం. ఇది కాకుండ 2022-23 సంవత్సరానికి కూడ లోటు 4,097,23 కోట్లు కూడ చూపారు. డిస్కాంలు ఇంతలోటుతో ఎలా పని చేస్తున్నాయి. ఈ భారాలన్ని వినియోగదారులపై ఒకేసారీ వేస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించగలమా?

**3. డిస్కాంల చట్ట ఉల్లంఘన :-**

సకాలంలో ఎఆర్ఆర్‌లు వేయకపోగా, కనీసం లోటును భర్తి చేయడానికి కూడ ప్రతిపాదనలు చేయకపోవడం వినియోగదార్లను భ్రమలకు గురి చేయడం లేదా మోసగించడానికి ప్రయత్నించడమే తప్ప మరొకటి కాదు. ఉదయ్ పథకం అమలు తీరును కూడ ప్రస్థావించలేదు. దీనిపై ప్రభుత్వ ఒత్తిడి ఎమిటి ? విద్యుత్‌శాఖ మంత్రి ఏమి చేస్తున్నాడు ? ఎఆర్ఆర్‌లను ఎన్నికలకు ముడిపెట్టి వాయిదా వేశారా ? విద్యుత్ చట్టం ఎందుకు అమలు జరగడం లేదు ? 4 సంవత్సరాల తరువాత ఇప్పుడు ఎఆర్ఆర్ రెగ్యులేటరీ కమీషన్‌కు ఇవ్వాల్సిన అవసరం ఏమి వచ్చింది?

**4. టారీఫ్ రేట్ల పెంపుదల :-**

డోమిస్టిక్ ఎల్‌టి 1 క్యాటగిరికి రూ. 1.45 పైసల నుండి రూ. 1.95కు పెంచారు. పెంపుదల 30 శాతం పైనా ఉంది. 2వ క్యాటగిరి రూ. 2.60 నుండి రూ. 3.10 రూపాయలకు పెంచారు. ఇది 13 శాతానికే పరిమితం అయ్యింది. అన్ని ఎల్‌టి క్యాటగిరిలకు 50 పైసలు, హెచ్‌టి క్యాటగిరిలకు 1 రూపాయి చొప్పున గుండు గుత్తాగా పెంచారు. డోమిస్టిక్ ఎల్‌టి 1కు పడిన భారం మిగిలిన వాటికి నిర్ణయించలేదు. శాస్త్రీయంగా టారీఫ్‌రెట్ల పెంపుదల నిర్ణయం జరగలేదు. ఎక్కువ విద్యుత్ వినియోగించే వారికి పెరుగుదల నామమాత్రంగా ఉంది. ఈ భారత వల్ల చాలా మంది విద్యుత్ వినియోగానికి దూరమయ్యే అవకాశం ఉంది.

**5. మిగులు విద్యుత్ : -**

డిస్కాంలకు 20,537.95 మెగవాట్ల విద్యుత్ అవసరమని తేలింది. కానీ డిస్కాంలు 25,760 మెగవాట్లు అవసరమని చెప్పారు. 76 శాతం పిఎల్ఎఫ్ లెక్కించి మిగులు విధ్యుత్ ఉంటున్నది. అవసరానికి మించిన విద్యుత్‌ను కేటాయించడం అవసరమా ? కాంట్రాక్ట్ కుదుర్చుకున్నప్పుడు "ఫిక్సుడ్ చార్జీల" భారం వినియోగ దారులపై పడుతుంది. ఇది అవసరమా ? గత సంవత్సరం16,603 మెగవాట్లే వినియోగించాం. ఒకేసారి 9,150 మెగవాట్లు పెంచుకోవడం వల్ల ఉపయోగం ఏమిటి ?

**6. డిఎస్‌యం అమలులో డిస్కాంల నిర్లక్ష్యం :-** డిమాండ్ సైడ్ మెనేజ్‌మెంట్ విధానం రూపొందించి 2 దశాబ్దాలు గడుస్తున్నాయి. కానీ డిస్కాంలు పంపుసెట్లకు కెపాసిటర్లు బిగించడంలో, కొత్త కనక్షన్లు పొందిన రైతులకు పోల్స్, కండక్టర్ ఇవ్వకపోవడం వల్ల సర్వీసు వైర్‌పై మోటార్లు నడుస్తున్నాయి. ఇది డిఎస్‌యం విధానానికి విరుద్ధం.

వాస్తవ వినియోగం అంచనా వేయుట :- నష్టాలను భర్తీ చేయటానికి మీటర్లు లేకుండా పంపిణీ చేస్తున్న వ్యవసాయరంగంపై అధనపు వినియోగాన్ని చూపి నష్టాలను తక్కువ చూపుతున్నారు. వాస్తవ వినియోగ అంచనా వేయడానికి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద వ్యవసాయ ఫీడర్‌కు మీటరు పెట్టి వినియోగాన్ని సేకరించవచ్చు. కానీ ఆ పని చేయకుండా ఇప్పటికీ నష్టాలు 10-11 శాతం ఉంటున్నట్లు డిస్కాంలు చెప్పడం జరిగింది. ఈ నష్టాన్ని తగ్గించుకోడానికి గతంలో 30 వేల కోట్లు ప్రభుత్వం మంజూరి చేసి రిపేర్లు చేశారు. అయినా నష్టాలు పెరుగుతూనే ఉన్నాయి. నష్టాలు తగ్గించడం సాధ్యం కాదా ?

**7. విద్యుత్ ప్రమాదంలో మరణించిన వారికి పరిహారాలు చెల్లించుట :-**

విద్యుత్ శాఖ లోపాలవలన మరణించిన వారికి, మరణించిన పశువులకు పూర్తిస్థాయిలో పరిహారం ఇవ్వడం

లేదు. పెండింగ్‌లో లేదా తమ లోపం కాదని త్రోసిపుచ్చడం జరుగుతున్నది. దీనిపై ఎలాంటి న్యాయ విచారణ జరగడంలేదు. గౌరవ రెగ్యులేటరీ కమీషన్ ఈ ప్రమాదాలపై ప్రత్యేకంగా ఒక కమీషన్ ద్వారా సర్వే చేయించాలని కోరుతున్నాము.

**8. డిస్కాంల నిర్లక్ష్యం వలన ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం, పంపుసెట్లు కాలిపోవడం :-**

సబ్-స్టేషన్‌లలో ఉండాల్సిన 6గురు సిబ్బందికి తక్కువగా ఉన్నారు. లైన్‌మెన్ పోస్టులు చాలాకాలంగా ఖాళీగా ఉంటున్నాయి. అయినప్పటికీ డిస్కాంలు వారికి వేతనాలు ఇస్తున్నట్లు టారీఫ్ పెంపుదల చేసి వినియోగదారులపై భారాలు వేస్తున్నారు. నిర్థిష్ట నియమాకం ప్రకారం సిబ్బందిని నియమించాలని డిస్కాంలను ఆదేశించగలరు. ట్రాన్స్‌ఫార్మర్లకు ఎబి స్విచ్‌లు ఉండవు. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ గడ్డీ, గాదం పెరిగి ఉంటుంది. ఎర్తింగ్ ఉండదు. వీటి ఫలితంగా ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం వాటి ఫలితంగా పంపుసెట్లు కాలిపోతున్నాయి. వేల రూపాయల వ్యయం చేసి తిరిగి పంపుసెట్‌లు బాగుచేయించుకోవడం చేతకాక పంటనే వదిలి వేస్తున్నారు. విద్యుత్ సరఫరా వైఫల్యం వలన జరుగు పంట నష్టాలకు డిస్కాంలనే బాధ్యులను చేయాలి.

**9. ట్రాన్స్ మిషన్ - కాలం గతించిన కండక్టర్‌పై విద్యుత్ సరఫరా చేయడం వల్ల వస్తున్న నష్టాలు :-**

ట్రాన్స్ మిషన్ కండెక్టర్‌లు 30-35 సంవత్సరాల క్రితం వేసిన వాటితోనే విద్యుత్ సరఫరా చేస్తున్నారు. ఫలితంగా సరఫరా నష్టాలు ఎక్కువగా ఉంటున్నాయి. చాలా పంపుసెట్లకు 5-6 పోల్స్ దూరం సర్వీస్ వైరుతో రైతులకు కనెక్షన్లు ఇచ్చారు. దీనివల్ల లో ఓల్టేజ్ సమస్య వస్తున్నది. 20 సంవత్సరాలు కాలం గతించిన కండక్టర్‌ను మార్చడానికి దెబ్బతిన్న స్తంబాలను తిరిగి కొత్తవి వేయడానికి రెగ్యులేరీ కమీషన్ ఆదేశాలు ఇవ్వాలి.

**10. నిర్వహణ కమిటీలు ఏర్పాటు చేయాలి :-**

విద్యుత్‌సంస్థల నిర్వహణ సమీక్షకు సబ్-స్టేషన్ వారి కమిటీలు, మండల స్థాయి కమిటీని వేయాలి. రాష్ట్ర స్థాయిలో అఖిల పక్ష కమిటీ వేయాలి. గతంలో ఈ కమిటీలు వేయడం వల్ల నిర్వహణ బాగా జరిగిన అనుభవం ఉంది. ఇందుకు ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతున్నాను.

పై అంశాలతో పాటు మరికొన్ని అంశాలను మీ ముందు ప్రత్యక్షంగా చెప్పదలచుకున్నాను. కావున అవకాశం ఇవ్వగలరని కోరుచున్నాను.

**తేదీ : 06.01.2022**
**హైదరాబాద్**

**తమ విధేయుడు**

**(సారంపల్లి మల్లారెడ్డి)**
అఖిల భారత కిసాన్ సభ ఉపాధ్యక్షులు
ఇం.నెం. 1-1-60/2, ఆర్టీసీ క్రాస్‌రోడ్స్,
ముషీరాబాదు, హైదరాబాద్ - 20.
సెల్ నెం. 9490098666

**దీని ప్రతులు**
**1.** చీఫ్ జనరల్ మెనేజర్ ఎస్‌పిడిసిఎల్, కార్పొరేట్ ఆఫీసు, మింట్ కంపౌండ్ హైదరాబాద్
**2.** చీఫ్ జనరల్ మెనేజర్, ఎన్‌పిడిసియల్, 2-5-31/2 విద్యుత్ భవన్, నక్కల గుట్ట, హన్మకొండ జిల్లా. 506001